

ఆర్జీయూకేటీలో ఉపకులపతి వెంకటరమణ తదితరులు

**బాసరలో..**

బాసర, జూన్ 2 : బాసర ఆలయ ఈవో విజయ రామారావు, ట్రిపుల్ ఐటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ వెంకటరమణ, ఎంపీపీ సునీత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంతోష్, ఎస్ఐ మహేశ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బీఆర్ఎస్ కార్యాలయంలో మండల కన్వీనర్ నర్సింగరావు, జెండాను ఎగురవేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మన తెలంగాణ

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









**మన తెలంగాణ/బాసర :** మండల వ్యాప్తంగా శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాలను బాసర ఆర్జియూకెటిలో ప్రారంభించిన అనంతరం మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకిన్న డైరెక్టర్ సతీష్ కుమార్ ఆవిష్కరించారు. వైస్ చాన్సలర్ వెంకటరమణ మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగల ఫలితం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్మంలో అసిసియేట్ డీన్స్ సిఈవో హెడ్ ఆఫ్‌ది డిపార్టుమెంట్స్ అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**కుబీర్‌లో..**


మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహానీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి తూము లక్ష్మీ బాయి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ విశ్వంబర్, పోలీస్‌స్టేషన్‌లో ఎండి షరీఫ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రైవేటు కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లింబా ద్రి, ఎంపివో కవిరాజ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అనిల్, పిఎసిఎస్ చైర్మెన్ రేకుల గంగాచరణ్, జడ్పిటిసి అల్కాతాయి, సంజయ్, బిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, వైస్ ఎంపిపి మోహిసుద్దీన్, కోఆప్షన్ సభ్యుడు మోరే దత్త హరి పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కందూర్ సంతోష్, సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**లోకేశ్వరంలో..**

మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన లోకేశ్వరంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు లలితా భోజన్న, ఎంఆర్‌వో కార్యాలయంలో తహసీల్దార్ సరిత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సాయికుమార్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మెన్ రత్నాకర్‌రావులతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుకుల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు లోలం శ్యాంసుందర్, వైస్ ఎంపిపి మామిడి నారాయణ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ రత్నాకర్ రావు, బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, ఎంపిడివో సాల్మన్ రాజ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కోఆప్షన్ సభ్యులు పిఎసిఎస్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీలు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆయా ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**భైంసాలో...** పట్టణంతో పాటు భైంసా డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫారుఖ్ హైమద్, మార్కెట్ చైర్మెన్ రాజేష్ బాబు, ఏఎస్పీ కాంతిలాల్ పటేల్, న్యాయమూర్తి దేవేందర్ బాబు, ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ డా. కాశీనాథ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జాబీర్ అహ్మద్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి, కాంగ్రెస్ కార్యాలయాల్లో ఆయా ఇంచార్జీలు జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ తల్లితో పాటు పలువురు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలి, మలి దశలో ప్రాణాలను అర్పించిన మహానీయులను స్మరించుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ తీరు గత 2014 నుండి ప్రత్యేక రాష్ట్రంలో ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు బిఆర్ఎస్ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మన తెలంగాణ/ఆదిలాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సంక్షేమానికి తొలి ప్రాధాన్యతను ఇస్తోందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానిక కొండా లక్ష్మ ణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం కూడలి ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. అంతకముందు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల పునాధుల పై నిర్మించుకున్నా తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలు సహకారంతో అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేంధర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పట్టణాధ్యక్షులు అజయ్, మహిళాధ్యక్ష కార్యదర్శులు స్వరూప రాణి, మమత, మెట్టు ప్రహ్లాద్‌లతో పాటు పార్టీ నేతలు ఉన్నారు.



# ట్రిపుల్ఐటీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**హాజరైన అధ్యాపకులు, ఉద్యోగులు**

భైంసా: బాసర ట్రిపుల్ఐటీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ఐటీ ఇన్చార్జి వీసీ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్న భావన తెలంగాణ ప్రజల్లో పెరుగుతూ రావడం ప్రజలు తమకు తాముగా ఉద్యమంలో పాల్గొనడంతో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందన్నారు. ఉద్యమ నేపథ్యాన్ని గుర్తు చేశారు. బాసర ట్రిపుల్ ఐటీని ఉన్నత స్థానంలో నిలిపేందుకు నిరంతరం కృషి చేయాలని, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని, అకాడమిక్ పరమైన మార్పులు చేర్పులు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వివరించారు. డైరెక్టర్ సతీశ్కుమార్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర స్వప్న నెరవేరిందని, సబ్బండ వర్గాల వారు ఉద్యమంలో పాల్గొని తెలంగాణ కోసం అహర్నిశలు పాటుపడ్డారన్నారు. ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కీలక పాత్ర వహించిందని తెలిపారు. బాసర ట్రిపుల్ఐటీ అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధ్యాపకులు ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న వీసీ వెంకటరమణ**

సాక్షి
జూన్ 1 2023

# బాసర ట్రిపుల్ఐటీ పిలుస్తోంది

- 5 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- 19 వరకు గడువు
- 26న తొలి జాబితా విడుదల
- పదోతరగతి పూర్తయిన విద్యార్థులకు సువర్ణావకాశం



బాసర ట్రిపుల్ఐటీ ముఖద్వారం

కరీంనగర్/కోనరావుపేట(వేములవాడ): పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్జీయూకేటీ)లో బీటెక్ చదువుకోవడానికి అవకాశం ఉంది. ఈ మేరకు మే 31న నోటిఫికేషన్ జారీ అయింది. చాలా మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు దరఖాస్తు చేయడం తెలియక ఆందోళన చెందుతుంటారు. కొన్నిసార్లు పొరపాట్లతో సీటు చేజార్చుకుంటారు. ఈ నేపథ్యంలో దరఖాస్తు విధానం, తేదీలు తదితర వివరాలపై కథనం.

### రెగ్యులర్ విద్యార్థులకే..

బాసర ట్రిపుల్ఐటీలో ఆరేళ్ల సమీకృత ఇంజినీరింగ్ డిగ్రీ 2023–24 విద్యాసంవత్సరానికి గాను 1500 సీట్లతోపాటు ఈడబ్ల్యూఎస్ కోటా కింద మరో 150 సీట్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. ఎస్సెస్సీ లేదా తత్సమాన పరీక్ష 2023లో రెగ్యులర్ విద్యార్థులు ప్రథమ ప్రయత్నంలోనే ఉత్తీర్ణులై ఉండాలి. 31–12–2023 నాటికి వయసు 18 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 21 సంవత్సరాలుగా నిర్ణయించారు.

### ఎంపిక ప్రక్రియ ఇలా..

పదోతరగతిలో సాధించిన జీపీఏ (గ్రేడ్ పాయింట్ యావరేజ్), ప్రతీ సబ్జెక్ట్‌లో అభ్యర్థి పొందిన గ్రేడ్ ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్లకు లోబడి ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. ప్రభుత్వ ఆదేశాలు, ఆర్జీయూకేటీ నిబంధనలను అనుసరించి ప్రవేశాల కోసం నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఆదర్శ పాఠశాలల్లో చదివినవారి జీపీఏకు 0.4 పాయింట్లు కలుపుతారు. రాష్ట్రపతి, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మొత్తం సీట్లలో 85 శాతం తెలంగాణ విద్యార్థులకు, మిగతా 15 శాతం అన్‌రిజర్వ్‌డ్ సీట్లను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యార్థులకు కేటాయిస్తారు. ఈ రెండు రాష్ట్రాల విద్యార్థులే కాకుండా ఇతర రాష్ట్రాల వారికి గ్లోబల్ కేటగిరీ కింద 5 శాతం సీట్లు రిజర్వ్‌గా, గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న భారతీయుల పిల్లలకు 2 శాతం సీట్లు ఉంటాయి. రాష్ట్రపతి ఉత్తర్వులు ఆర్టికల్ 371–డి, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లకు లోబడి అన్ని రిజర్వేషన్లు వర్తింపజేస్తూ ఎంపిక ప్రక్రియ చేపడుతారు.

## దరఖాస్తు చేసుకునే విధానం..

ఈ–సేవ, టీఎస్ ఆన్‌లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలి. ఓసీ, బీసీ అభ్యర్థులు దరఖాస్తు ఫీజు రూ.500, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ. 450 చెల్లించాల్సి ఉంటుంది. ఇతర రాష్ట్రాల, గ్లోబల్ అభ్యర్థులకు రూ.1,500, ఎన్నారై ఇంటర్నేషనల్ విద్యార్థులకు 100 యూఎస్ డాలర్లు చెల్లించాలి. ఒకటి కంటే ఎక్కువ సార్లు దరఖాస్తు చేసుకుంటే చివరగా చేసిన దరఖాస్తును పరిగణలోకి తీసుకుంటారు. హార్డ్ కాపీలను ఈ కింద చిరునామాకు రిజిస్టర్ పోస్ట్‌లో చేయాలి. 'ద డైరెక్టర్, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, బాసర, నిర్మల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, పిన్. 504107'కు పంపాలి. కవర్‌పైన అప్లికేషన్ ఫర్ అడ్మిషన్ 2023 ఆర్జీయూకేటీ బాసర అని రాయాలి.

### ముఖ్యమైన తేదీలు..

**దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ : 19 జూన్ 2023**

**ఎంపికైన విద్యార్థుల ప్రకటన : 26 జూన్ 2023**

**కౌన్సెలింగ్ : 1 జూలై నుంచి**

**పూర్తి వివరాలకు బాసర ట్రిపుల్ఐటీ వెబ్‌సైట్ rgukt.ac.in సందర్శించవచ్చు.**

### కల్పించే సౌకర్యాలు..

ఎంపికైన ప్రతీ విద్యార్థికి ఆరేళ్లపాటు నాణ్యమైన విద్య, ల్యాప్‌టాప్ ఉచితంగా అందిస్తారు. అలాగే ఉచితంగా యూనిఫామ్స్, ఏడాదికి రెండు జతల షూ, హాస్టల్‌లో అన్ని వసతులు కల్పిస్తారు.

### దరఖాస్తుతో వీటిని జత చేయాలి..

ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించిన తర్వాత ప్రింట్ తీసుకొని, ఆన్‌లైన్ ఫీజు రసీదు, పదో తరగతి హాల్‌టికెట్ జిరాక్స్ కాపీ, పదో తరగతి వరకు విద్యా ధ్రువపత్రాలు, ఆన్‌లైన్‌లో తీసిన పదోతరగతి మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం, రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు(దివ్యాంగులు, ఆర్మీ కుటుంబీకులు, ఎన్‌సీసీ, స్పోర్ట్స్ తదితరులు) తమ సర్టిఫికెట్ల జిరాక్స్‌లను దరఖాస్తు ఫాంకు జతచేసి, జూన్ 5 నుంచి 19లోగా అందేలా చూసుకోవాలి. ఎంపికైన సమాచారాన్ని అభ్యర్థులకు పోస్ట్, ఎస్ఎంఎస్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియజేస్తారు. కౌన్సెలింగ్ సమయంలో అభ్యర్థులు వ్యక్తిగతంగా ఆర్జీయూకేటీ బాసరలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలి. సెమిస్టర్ కలుపుకొని సంవత్సర ఫీజు రూ.37 వేలు ఉంటుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉన్నవారు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. తెలంగాణకు సంబంధించిన ఎన్నారైల పిల్లలు ఎంపికైతే ఏడాదికి రూ.1.36 లక్షలు, మిగతా ఎన్నారైలు అయితే రూ.3.01 లక్షలు చెల్లించాలి. ప్రవేశ సమయంలో ఆరోగ్యబీమా ఇతరాలకు సంబంధించి రూ.3,500, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.3 వేలు చెల్లించాలి.

### సీట్లకు తీవ్రమైన పోటీ..

బాసర ట్రిపుల్ఐటీలో ఉన్న 1,500 సీట్లకు తీవ్రమైన పోటీ ఉంటుంది. గతేడాది దాదాపు 33 వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

### ఎంపికకు రిజర్వేషన్లు..

ఎస్సీలకు 15, ఎస్టీలకు 10, బీసీ(ఏ)కు 7, బీసీ(బీ)కి 10, బీసీ(సీ)కి 1, బీసీ(డి)కి 7, బీసీ(ఈ)కి 4, ఈడబ్ల్యూఎస్ వారికి 10, దివ్యాంగులకు 3, సైనిక ఉద్యోగుల పిల్లలకు 2, ఎన్‌సీసీకి 1, స్పోర్ట్స్ కోటా వారికి 0.5, బాలికలకు 33.33 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి.